www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 15 ఏప్రిల్ 2025
5
పశ్చిమ గోదావరి



స్వర్ణాంధ్ర కళాశాల ఇసిఇ అధ్యాపకునికి డాక్టరేట్

నరసాపురం : మండలంలోని సీతారామపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్) కళాశాలలో ఇసిఇ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శేఖర్ దిద్దే డాక్టరేట్ సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. ఈయన డాక్టరేట్ రాష్ట్రానికి చెందిన కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్(కెఎల్యూ) యూనివర్సిటీ నుంచి వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారధి వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. డాక్టర్ సంపద్ కుమార్ పాండా, ప్రొఫెసర్ ఆర్ఎస్.ధూభే పర్యవేక్షణలో 'డవలప్ మెంట్ ఆఫ్ హై-ఫ్రీక్వెన్సీ మైక్రో స్ట్రిప్ పేట్చ్ ఏంటీనాస్ ఫర్ ఎస్‌సి, ఎక్స్-బేండ్ అప్లికేషన్స్ యూసింగ్ ఎఫిసిఎంట్ సిరామిక్ సబ్ స్ట్రేట్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలో శేఖర్ ఆరు సైన్స్ సైటేషన్ ఇండెక్స్(ఎస్‌సిఐ) పత్రాలు మూడు స్కోపస్ బేస్డ్ పత్రాలు, ఒక ఇండియన్ పేటెంట్ ప్రచురించారన్నారు. విద్యా సంస్థల చైర్మన్ కొండవీటి సత్యనారాయణ, ట్రెజరర్ కె.వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాలశ్రీహరి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్‌కుమార్, తదితరులు అభినందించారు.

'ఎన్‌టిఆర్ వైద్యసేవ'లో
భరోసా కరువు..!



నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో నిరంకుశ వైఖరి
పథకం వర్తించినా అందని వైద్యం
ప్రసవాలు, ఎముకలు, కిడ్నీ వ్యాధుల్లో పరిస్థితి మరింత దారుణం
రూ.లక్షల్లో చెల్లించేందుకు రోగుల బంధువుల కన్నీరుమున్నీరు
ఫిర్యాదు చేస్తే వైద్యం అందించబోమని బెదిరింపులు
ప్రభుత్వం నుంచి నియంత్రించే వ్యవస్థ కరువు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పేదోడి ఆరోగ్యానికి ఎన్‌టిఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) పథకం భరోసా ఇవ్వని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఎన్‌టిఆర్ వైద్యసేవలో నిర్దేశించిన రోగాలకు సైతం నెట్‌వర్క్ ఆసుపత్రులు పెద్దఎత్తున సొమ్ము వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. దీంతో సామాన్య ప్రజానీకానికి ఏం చేయాలో అర్థం కాక అప్పులు తెచ్చి వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రాణాపాయ పరిస్థితుల్లో అదనంగా డబ్బులిస్తేనే చేర్చుకుంటామంటూ ఎన్‌టిఆర్ వైద్యసేవలోని నెట్‌వర్క్ ఆసుపత్రులు రోగుల బంధువులను బెదిరించి మరీ జేబులు గుల్ల చేస్తున్న పరిస్థితి ఉంది. ఏలూరు జిల్లాలో 31, పశ్చిమగోదావరి జిల్లాలో 23 ప్రయివేటు ఆసుపత్రులు ఎన్‌టిఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ ఆసుపత్రులుగా ఉన్నాయి. కంటి ఆపరేషన్లు, కిడ్నీ, ఎముకలు, కేన్సర్, గుండె ఇలా అనేక రోగాలకు 'ఎన్‌టిఆర్ వైద్యసేవ'లో చికిత్స అందించాల్సి ఉంది. ప్రతినెలా పెద్దఎత్తున సర్జరీలు జరుగుతున్నాయి. అయితే ఉచితంగా మాత్రం జరగడం లేదనేది మాత్రం వాస్తవం. సంబంధిత వ్యాధులకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుములకు అంగీకరించిన ఆసుపత్రులే ఎన్‌టిఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ ఆసుపత్రుల జాబితాలో ఉంటాయి. అయినప్పటికీ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఎన్‌టిఆర్ వైద్యసేవ పథకం సరిగ్గా అమలు కాని పరిస్థితి ఉంది. ఎన్‌టిఆర్ వైద్యసేవలో రోగిని చేర్చుకున్నా భారీగా సొమ్ము వసూలు చేస్తున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా రోగులు, వారి బంధువులు ఫిర్యాదు చేయకుండా తామేమీ చేయలేమంటూ ఎన్‌టిఆర్ వైద్యసేవ విభాగం చేతులెత్తేస్తోంది. దీంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు 'ఆడిందే ఆట.. పాడిందే పాట' అన్నట్లు పరిస్థితి తయారైంది. నిబంధనల ప్రకారం ఎన్‌టిఆర్ వైద్యసేవలో వర్తించే రోగానికి ఓపి నుంచి అన్ని టెస్టులు ఉచితంగా చేయాలి. ఒకవేళ ముందుగా ఏమైనా టెస్టులు చేసి డబ్బులు తీసుకుంటే ఎన్‌టిఆర్ వైద్యసేవ వర్తింపజేసిన తర్వాత ఆ సొమ్ము తిరిగివ్వాలి. ఏ ఒక్క ఆసుపత్రిలోనూ ఇది జరగడం లేదు. అక్కడ పని చేసే ఆరోగ్యమిత్రలు సైతం ఆసుపత్రుల నిరంకుశ వైఖరిని ఎదిరించలేని పరిస్థితి కనిపిస్తోంది. రోగి బంధువులు డబ్బు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేసినప్పటికీ వారు తీసుకునే చర్యలు పెద్దగా కన్పించడం లేదు. ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి రోగి బంధువులు దారికి తెచ్చే ప్రయత్నాలు సాగుతున్నాయి.

'భీమవరంలోని ఎన్‌టిఆర్ వైద్యసేవ పరిధిలోని నెట్‌వర్క్ ఆసుపత్రిలో ఓ మహిళ ప్రసవం చేయించుకుంది. నిబంధనల ప్రకారం ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఉచితంగా ఎన్‌టిఆర్ వైద్యసేవలో కాన్పు చేయాలి. అందుకు విరుద్ధంగా రూ.20 వేలు వరకు అదనంగా వసూలు చేసిన పరిస్థితి నెలకొంది. ఇదేమని అడిగితే ఆసుపత్రి యాజమాన్యం సరైన సమాధానం చెప్పని పరిస్థితి ఉంది. గట్టిగా నిలదీస్తే రోగికి వైద్యం అందించరేమోనన్న భయం ఆ కుటుంబాన్ని వెంటాడుతుంటంతో మౌనంగా రోదించడం తప్ప వేరే గత్యంతరం తప్పడం లేదు'.


'ఏలూరు జిల్లా పరిధిలో ఒక యువకుడు ప్రమాదంలో కాలు ఎముక విరిగింది. ఏలూరులోని ప్రయివేటు ఆసుపత్రిలో చూపిస్తే విజయవాడ తీసుకెళ్లమని చెప్పడంతో అక్కడ ఎన్‌టిఆర్ వైద్యసేవ ఉన్న నెట్‌వర్క్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎన్‌టిఆర్ వైద్య సేవ వర్తింపజేయకుండానే ఎముక ఆపరేషన్‌కు సొమ్ము వసూలు చేసిన పరిస్థితి నెలకొంది. అడిగితే వేరే ఆసుపత్రికి వెళ్లిపోవాలని అంటారనే భయంతో రోగి కుటుంబీకులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు.'

నెట్‌వర్క్ ఆసుపత్రుల దోపిడీని నిరోధించే వ్యవస్థ కరువు

ఎన్‌టిఆర్ వైద్యసేవలోని అత్యధిక ఆసుపత్రుల్లో వసూళ్ల పర్వం నిర్విరామంగా సాగుతోంది. దీన్ని కఠినంగా నిరోధించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదు. కొనఊపిరితో తీసుకొచ్చిన రోగి బంధువులను మానసికంగా ఇబ్బంది పెట్టి వసూళ్ల దందా సాగిస్తున్నారు. ప్రశ్నిస్తే రోగి ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందనే భయం కుటుంబీకులను వెంటాడుతోంది. దీంతో అప్పు చేసి మరీ ఆసుపత్రులకు చెల్లిస్తున్నారు. అటువంటప్పుడు ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ ఉండి ఏమిటి ప్రయోజనం అనే చర్చ జనంలో నెలకొంది. ఎన్‌టిఆర్ వైద్యసేవలో రోగి బంధువుల నుంచి డబ్బు వసూలు చేసినా, వైద్యం అందించకుండా నిరాకరించినా కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో, లేదో వేచిచూడాలి.

అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి

కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ


పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు


భీమవరం కలెక్టరేట్‌లో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ


వీరవాసరం: శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు


భీమవరంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, కలెక్టర్ నాగరాణి


భీమవరం టౌన్: పిఎసి ఛైర్మన్ అంజిబాబు

ప్రజాశక్తి - భీమవరం

అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కేంద్ర మంత్రితోపాటు కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్థిక, రాజకీయ, సామాజికవేత్తగా అనేక కోణాల్లో భారతదేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అంబేద్కర్ అనడంలో ఎటువంటి సందేహమూ లేదన్నారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం కృషి చేసి, వారు విద్య ద్వారా ఎదగాలని కోరుకున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీ మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు కల్పించాలనే ధ్యేయంతో రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్, డివిఎంసి సభ్యులు చీకటిమిల్లి మంగరాజు, పొన్నమండ బాలకృష్ణ, జిల్లెళ్ల సత్య సుధామ, న్యాయవాది చాకూరి జయరాజు మాట్లాడారు. ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థులకు మెమెంటోలను అందజేసి అభినందించారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒ కె.రాహుల్‌కుమార్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి బివిఎస్‌బి.రామాంజనేయరాజు, జిల్లా ఎస్‌టి వెల్ఫేర్ అధికారి డి.పుష్పరాణి, జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ ఎ.వరప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.ముంగపతిరావు, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా గృహనిర్మాణ శాఖాధికారి జి.పిచ్చయ్య, సంఘాల నేతలు ఎన్.సువర్ణరాజు, ఇంటి సుందర్‌కుమార్, బొచ్చు ధర్మారావు, ఎన్.రాజేష్, సాయిదుర్గ, జి.సూర్యవరప్రసాదరావు, ఎన్.సాల్మన్‌రాజు, తెన్నేటి జగ్జీవన్, ఎఎస్‌డబ్ల్యూఒ సిహెచ్.భానుమతి, సూపరింటెండెంట్ ఎస్ఎన్‌వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి : మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు: అంబేద్కర్ ఆశయ సాధన కోసం సిఎం చంద్రబాబు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంటరానితనం, వివక్షపై అలుపెరుగని పోరాటం చేసిన ధీరుడు అంబేద్కర్ అన్నారు. పలు కూడళ్లలో మంత్రి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

దార్శనికుడు అంబేద్కర్ : మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

వీరవాసరం: విద్య ద్వారానే అంటరానితనాన్ని జయించొచ్చని నిరూపించిన దార్శనికుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. సోమవారం స్థానిక చినసెంటర్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్‌నాయుడు పాల్గొన్నారు.

రాజనీతిజ్ఞుడు అంబేద్కర్ : రఘురామకృష్ణంరాజు

భీమవరం: గొప్ప రాజనీతిజ్ఞుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి డిప్యూటీ స్పీకర్‌తోపాటు కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీమ్ అస్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మన దేశ రాజ్యాంగమే గొప్పదన్నారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించడమే కాకుండా స్వాతంత్రం తర్వాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్లడానికి కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ : పిఎసి ఛైర్మన్ అంజిబాబు

భీమవరం టౌన్: మన దేశ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్‌ఎ అంజిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేవలం ఒక న్యాయవాదిగానో, రాజ్యాంగ నిర్మాతగానో మాత్రమే కాకుండా ఒక గొప్ప సంఘ సంస్కర్తగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన నిలిచిపోయారని, ఆయన జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అని అన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం

ప్రజాశక్తి - భీమవరం

'వట్టి మాటలు చెప్పి సరిపెట్టడం కాదు.. రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రజాప్రతినిధులు తమవంతు కృషి చేయాలి' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం అన్నారు. భీమవరంలో అంబేద్కర్ విగ్రహానికి బలరాం, సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ విభిన్న జాతులు, కులాలు, మతాలు కలిసి జీవిస్తున్న మన దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అయితే ఆ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మతాలు, కులాలు, ప్రాంతాల పేరుతో విచ్ఛిన్నకర పాలన దేశంలో సాగుతుందన్నారు. అంబేద్కర్ కోరుకున్న రిజర్వేషన్లు, సమానత్వం, అందరికీ విద్య, వైద్యం అందించాల్సిన పాలకులు ఆ దిశగా ఆలోచించడం లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటుకు దారాదత్తం చేస్తున్నారని, ఇవన్నీ రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని విమర్శించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం అంటే ఆయన ఆశయాలను కాపాడటమేనన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత జాతి ఆస్తి అని, ఆయన అందరివాడని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్నామంటూ పాలకులు ఆయన ఆశయాలకు భంగం కల్గిస్తున్నారని విమర్శించారు. అందరికీ ఉపాధి, విద్య, వైద్యం, సమన్యాయం ప్రజలకు అందుబాటులోకి తేవాలని, కుల వివక్ష పోవాలని అంబేద్కర్ కోరుకున్నారని గుర్తు చేశారు. అయిన ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, జిల్లా నాయకులు బి.వాసుదేవరావు, జక్కంశెట్టి సత్యనారాయణ, ఎం.వైకుంఠరావు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, వడుగు వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, వరలక్ష్మి పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

భీమవరంలో నేడు ఆక్వా రైతుల సదస్సు

విచ్చేయనున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు,
రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ఉపాధ్యక్షులు బి.బలరాం
సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం


ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 15వ తేదీ మంగళవారంనాడు స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాల వల్ల రాష్ట్రంలోని ఆక్వా రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు కదలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం ద్వారానే ట్రంప్ విధానాలను ఎదుర్కొని దేశాన్ని, రైతులను కాపాడుకోగలమని తెలిపారు. ఈ సమస్యల నుండి ఆక్వా రైతాంగాన్ని ఏ విధంగా కాపాడుకోవచ్చో ఈ సదస్సు వివరించబోతుందని తెలిపారు. సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ఉపాధ్యక్షులు బి.బలరాం హాజరౌతున్నారని పేర్కొన్నారు. ఈ సదస్సుకు ఆక్వా రైతులు, వ్యాపారులు, విద్యార్థులు, యువజనులు, ఆక్వా కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని గోపాలన్ కోరారు.

సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యం

ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ

ప్రజాశక్తి - భీమవరం

సమాజంలో సామాజిక న్యాయాన్ని సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ తెలిపారు. ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక న్యాయాన్ని సాధిస్తాం ప్రజా చైతన్య యాత్ర భీమవరం అరుంధతి పేటలో సోమవారం పూర్ణ ప్రారంభించి మాట్లాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సామాజిక న్యాయం సాధిస్తాం ప్రజా చైతన్య యాత్ర చేపట్టామని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి దళిత మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. వాళ్ల జీవితాల్లో ఏవిధమైన మార్పు లేదన్నారు. వారి మీద జరిగే దాడులను అరికట్టాలని ఐద్వా సామాజిక న్యాయాన్ని సాధించాలని యాత్ర చేపట్టిందన్నారు. దీనిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దళిత మహిళలను సమాజంలో వాళ్లకి కూడా సమానమైన గౌరవం, హక్కులు కల్పించాలని కోరారు. నాలుగు రోజుల పాటు ఈ యాత్ర ప్రతి గ్రామంలో సాగుతుందని, సామాజిక న్యాయాన్ని సాధించటమే లక్ష్యంగా ఈ యాత్ర ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. పట్టణ కార్యదర్శి మహమ్మద్ సరోజినీ, లలిత, గీత పాల్గొన్నారు.



చైతన్య జాతాలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి పూర్ణ

రైల్వే గూడ్స్ కార్మికులను ఉద్యోగులుగా గుర్తించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు, కర్రి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రైల్వే గూడ్స్ షెడ్ వద్ద అనేక దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులను రైల్వే ఎంప్లాయిస్‌గా గుర్తించాలని, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబురావు, కర్రి నాగేశ్వరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరవరపు రంగారావు కోరారు. తాడేపల్లిగూడెం తాలూకా రైల్వే గూడ్స్ షెడ్ వర్కర్స్ యూనియన్ 41వ వార్షికోత్సవం అధ్యక్షులు సత్తి కోదండరామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా యూనియన్ జెండాను సత్తి కోదండరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో చింతకాయల బాబురావు, కర్రి నాగేశ్వరరావు, సిరపు వరపు రంగారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి రైల్వేకి లాభాల్లో పాలుపంచుకున్నప్పటికీ ఈరోజుకి కూడా రైల్వే కార్మికులు కాంట్రాక్టు కార్మికులుగానే ఉన్నారని, వారికి ఏవిధమైన రాయితీలు, చట్టాలు అమలు జరగలేదని వారు తెలిపారు. 2014లో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశంలో బ్రిటిష్ గవర్నమెంట్‌కి వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి తీసుకొచ్చిందని, ఈ నాలుగు కోడ్ల వల్ల కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధానం ఉందని వారు తెలిపారు. గత పాతిక, 30 సంవత్సరాల నుంచి కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేసినప్పటికీ ఈరోజుకీ కూడా సమగ్ర చట్టం అమలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మే 20వ తేదీన జరగబోవు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిర్ల పుల్లారెడ్డి, కర్రిసాయి రెడ్డి, కర్రి సుబ్బిరెడ్డి, ఆడప ఆంజనేయులు, ఎస్‌విఎస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల నారాయణ, గాది వెంకట్రావు, మద్దాల పుత్రయ్య, బుద్దాల నాని, అడగర్ల కృష్ణ, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



వార్షికోత్సవంలో మాట్లాడుతున్న బాబురావు

చేపల వేటకు విరామం

జూన్ 14 వరకూ కొనసాగనున్న నిషేధం
61 రోజులపాటు సముద్రంలో చేపల వేట నిషేధం
నిబంధనలు అతిక్రమిస్తే బోటు సీజ్, జరిమానా
అందని గతేడాది భృతి


వేట పడవలు


ప్రజాశక్తి - నరసాపురం

సముద్రంలో వేట నిషేధం ఈ నెల 15వ తేదీ మంగళవారం నుండి అమలు కానుంది. ఇది జూన్ 14వ తేదీ వరకూ 61 రోజులు అమలు కానుంది. ఆయా సమయాల్లో వేట సాగిస్తే మత్స్య సంపద దెబ్బతింటుందనే ఉద్దేశంతో ప్రతియేటా ప్రభుత్వం వేట విరామం ప్రకటిస్తోంది. ఆ సమయంలో మత్స్యకారులకు గత ప్రభుత్వం రూ.10 వేలు భృతి అందించింది. తాము అధికారంలోకి వస్తే పరిహారం రెట్టింపు చేస్తామని ఎన్నికల్లో కూటమి హామీ ఇచ్చింది. గతేడాది ప్రభుత్వ విధివిధానాలు ఖరారు కాక భృతి చెల్లించలేదు. ఈ ఏడాది పరిహారం చెల్లింపునకు అర్హులైన వారిని గుర్తించాలని మత్స్యశాఖ ఆదేశించింది. జిల్లాలో మొత్తం 19 కిలోమీటర్లు సముద్రతీరం ఉంది. ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ ప్రభుత్వం వేట విరామం ప్రకటించింది. వేట నిషేధ సమయంలో చేపల పునరుత్పత్తి ఉంటుందని, వాటి సంతతి పెరుగుదల ప్రోత్సహించడం ద్వారా వచ్చే సంపద మరింత పెంపొందుతుందని, ఈ క్రమంలో నిషేధం విధించినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయా బోట్ల యజమానులకు సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ 1994 చట్టాన్ని అనుసరించి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. బోట్లు, మత్స్య సంపదను స్వాధీనం చేసుకుంటామని, జరిమానా విధించి, డీజిల్ రాయితీ, ఇతర సౌకర్యాలు నిలిపివేస్తామని తెలిపారు. చేపల వేట నిషేధం సక్రమంగా అమలయ్యేందుకు మత్స్య శాఖ, కోస్ట్‌గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవీ, రెవెన్యూ అధికారులతో గస్తీ నిర్వహిస్తారని తెలిపారు.

జిల్లాలో నరసాపురం, మొగల్తూరు మండలాల్లో సముద్ర తీరం వెంబడి పేరుపాలెం, కెపి.పాలెం, మోళ్లపర్రు, పెదమైనవానిలంక, చినమైనవానిలంక, వేములదీవి, బియ్యపుతిప్ప గ్రామాల్లో సముద్ర వేటకు వెళ్లేవారు ఉన్నారు. ఇలా మొత్తం 12 మత్స్యకార గ్రామాలున్నాయి. మత్స్యకారుల జనాభా 38,652 ఉండగా, క్రియాశీల మత్స్యకారులు 9,558 మంది ఉన్నారు. మొత్తం జిల్లాలో 145 మోటరైజ్డ్, 312 నాన్ మోటరైజ్డ్ బోట్లు, మెకనైజ్డ్ బోటు ఒక్కటి ఉన్నాయి.సముద్రపు వేటకు వెళ్లే మత్స్యకారుల సంఖ్య 1814గా గుర్తించారు. మోటరైజ్డ్ బోటుకు ఆరుగురు చొప్పున మత్స్యకారులకు రూ.60 వేలు అందిస్తారు. నాన్ మోటరైజ్డ్ బోట్లకు బోటుకు ముగ్గురు చొప్పున రూ.30 వేలు అందిస్తారు. అయితే పెరిగిన ఖర్చుల దృష్ట్యా భృతి సరిపోవడం లేదని, పెంచాలని గంగపుత్రులు అంటున్నారు. సముద్ర తీరం వెంబడి కొన్నేళ్ల నుండి సముద్రంలో కాలుష్య జలాలు పెరిగిపోవడంతో రాత్రీ పగలు వేటాడినప్పటికీ మత్స్య సంపద అంతగా లభించడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది నిలిచిన భృతిని సైతం కూటమి ప్రభుత్వం అందించాలని మత్స్యకారులు కోరుతున్నారు.

నిషేధం సమయంలో చేపల వేట వద్దు

ఎల్ఎల్ఎన్.రాజు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు, నరసాపురం



నిషేధం సమయంలో సముద్రంలో చేపల వేట చేపట్టొద్దు. నిషేధ కాలంలో ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమిస్తే నిబంధనల ప్రకారం బోటు లైసెన్స్ రద్దు చేయడంతోపాటు పట్టుబడిన మత్స్య సంపదను స్వాధీనపర్చుకుని మత్స్యకారులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే మత్స్యకారులకు వేట నిషేధంపై అవగాహన కల్పించాం.

దాహార్తిని తీర్చుతున్న చలివేంద్రాలు


గణపవరం : బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఎస్ఐ

ప్రజాశక్తి - గణపవరం

వేసవి బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని గణపవరం ఎస్ఐ ఆకుల మణికుమార్ అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్ వద్ద స్నేహ ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మణికుమార్ మాట్లాడుతూ ఆటో వర్కర్స్ తమ కుటుంబ పోషణ కోసం ఆటో నడపటంతోపాటు సామాజిక సేవలో భాగం పంచుకుంటున్నారని అన్నారు. ప్రతి వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారులకు దాహర్తి తీర్చడానికి కృషిచేస్తున్న ఆటో వర్కర్స్ యూనియన్ నాయుకులను, కార్యకర్తలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సామ్యూల్(పెదబాబు), కార్యదర్శి రహింతుల్లా, యునియన్ సభ్యులు, వైసిపి నాయకులు దండు రాము, జనసేన నాయకులు తోట శ్రీను, టడిపి నాయకులు కూచంపూడి సురేంద్రకుమార్ రాజు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: స్థానిక రైల్వే స్టేషన్ రెండో నెంబర్ ప్లాట్ ఫారంపై సోమవారం తాడేపల్లిగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, లయన్స్ క్లబ్ సంయుక్తంగా రైల్వే సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మదన్మోహన్ అగర్వాల్ సహకారంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి మోడీ ఆలోచనల మేరకు రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యం కోసం వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి కన్వీనర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఈతకోట తాతాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది చీఫ్ గూడ్స్ సూపరింటెండెంట్ దానయ్య, రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ సెక్రటరీ భాస్కరరావు, ఛైర్మన్ భూషణం, లయన్స్ క్లబ్ సభ్యులు పేరూరి కాశియ్య, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం: రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం

బీచ్‌లో ప్రమాదవశాత్తు యువకుడు మృతి

మొగల్తూరు : వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా సహాయ కార్యదర్శి యడ్ల చిట్టిబాబు కుమారుడు మధుబాబు(23) పేరుపాలెం బీచ్‌లో ప్రమాదవశాత్తు మునిగి మృతిచెందారు. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. చిట్టిబాబు కుమారుడు మధుబాబు డిగ్రీ పూర్తి చేసి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు. సోమవారం నరసాపురం గ్రామీణ మండలం రాజులంక గ్రామానికి చెందిన ఇద్దరు మిత్రులతో కలిసి పేరుపాలెం బీచ్‌కు మధ్యాహ్నం సమయంలో వెళ్లారు. ఈ క్రమంలో సముద్ర అలలలో స్నానం చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు లోపలకు కొట్టుకు వెళ్లి గల్లంతయ్యారు. అతని మిత్రులు చేయందించినా అలల ఉధృతికి లోపలికి కొట్టుకు వెళ్లాడు. కొంత సమయానికి ఒడ్డుకు కొట్టుకు వచ్చారు. స్నేహితులు, ఆ ప్రాంతవాసులు చికిత్స నిమిత్తం మధుబాబును నరసాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు అక్కడ వైద్యులు నిర్ధారించారు. మధుబాబు మృతదేహాన్ని ముచ్చర్ల త్రిమూర్తులు, ఒడుగు శ్రీను, మొవ్వల పెద్దిరాజు, కొల్లాటి బాబురావు సందర్శించి నివాళులర్పించారు.

చిట్టిబాబుకు సిపిఎం నాయకుల పరామర్శ


చిట్టిబాబును పరామర్శిస్తున్న నాయకులు

నరసాపురం: యడ్ల మధుబాబు మృతదేహాన్ని నరసాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సిపిఎం నాయకులు ఆస్పత్రికి తరలివచ్చారు. సోమవారం రాత్రి యడ్ల చిట్టిబాబును సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మంతెన సీతారాం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, జక్కంశెట్టి సత్యనారాయణ, సిపిఎం నాయకులు ముచర్ల త్రిమూర్తులు, తెలగంశెట్టి సత్యనారాయణ, పొగాకు పూర్ణ, నారాయణ రావు, జల్లి రామ్మోహన్ రావు, బి.జార్జి, కాకిలేటి బాలరాజు, బూడిద జోగేశ్వర రావు, నోముల కొండ, కవురు నరసింహస్వామి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. అనంతరం శవ కారాగారంలో భద్రపరిచిన మధు బాబు మృతదేహాన్ని సందర్శించారు.

సమస్యల పరిష్కారం దిశగా గ్రామసభ

పెనుగొండ : మేజర్ పంచాయతీలో పెనుగొండ సర్పంచి శ్యామల సోని గ్రామసభ నిర్వహించారు. సోమవారం పంచాయతీ ఆవరణలో గ్రామసభకు రావాలని దండోరా వేసినప్పటికీ గ్రామస్తులు సమస్యలు చెప్పడానికి ముందుకు రాలేదు. ఈ సభకు సచివాలయం సిబ్బంది తప్ప ఇంకెవరూ లేరని తూతూ మంత్రంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి శ్యామల సోనీ మాట్లాడుతూ సచివాలయం [illegible] ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ ఉన్నారు.

సిపిఎం నూతన కార్యాలయం ప్రారంభం

వీరవాసరం : [illegible]

శ్లాబ్ నిర్మాణానికి ఆర్థిక సహకారం

పెనుగొండ : మండలంలోని తామరాడ గ్రామంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సొంత ఖర్చులతో రూ.లక్ష 70 వేలు స్లాబ్ నిర్మాణానికి మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అందజేయడంతో తామరాడ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాకినీడి కోట సత్యనారాయణ, కుసుమే రాంబాబు, పోతుమూడి రామచంద్రరావు, దంపనబోయిన బాబురావు, పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శీను, పులిదిండి వెంకటేశ్వరరావు, పీతల వెంకటేశ్వరరావు, సాకా సుబ్రహ్మణ్యం, పలివెల శ్రీను, సంఘ సభ్యులు వి.నరేష్, వి.రాధాకృష్ణ, ఎన్.శ్రీను, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

నరసాపురం: నరసాపురంలో అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం అగ్నిమాపక అధికారి కె.భాస్కర్ రామం జెండా ఊపి ప్రారంభించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కరపత్రాలు, బ్యానర్‌ను ఆవిష్కరించారు. నరసాపురం కేంద్రం అధికారి కె.భాస్కరరామం మాట్లాడుతూ ఈ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వివిధ ప్రదేశాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది, అగ్నిమాపక వాహనంతో పాటు వివిధ అగ్నిమాపక పరికరాలతో స్టాల్స్ ఏర్పాటు చేసి, పట్టణంలో ప్రజలకు వివరించి అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు పంచారు.

కోరుకొల్లులో అంబేద్కర్ మండపం ప్రారంభం

పాలకోడేరు : అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కోరుకొల్లులో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ మండపాన్ని గ్రామ సర్పంచి మంతెన భారతి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంతెన వెంకట ప్రహ్లాదరాజు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ మంతెన యోగీంద్రబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. అంబేద్కర్ ఒక మతానికో, కులానికో, వర్గానికో చెందినవాడు కాదని యావత్తు ప్రపంచానికి చెందిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి సిహెచ్ ఎస్.రామాంజనేయరాజు(చంటరాజు), పంచాయతీ కార్యదర్శి కె.సుజాత, పంచాయతీ వార్డు సభ్యులు సంబలదేవి చంటి, కె.భూలక్ష్మి, బక్కే అనూప్, తాంత్ర ఆదినారాయణ, పెన్మెత్స భీమరాజు, ఉద్దరాజు సుబ్బరాజు, తంగెళ్ల ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నరసాపురం : మండలంలోని రుస్తుంబాద 216 హైవేలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ పాల్గొని మాట్లాడారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, రుస్తుంబాద సర్పంచి బందెల రవీంద్ర భారతి, వర్ధనపు ప్రసాద్, వలవల నాని, ఆకన చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలి

తహశీల్దార్ కార్యాలయం వద్ద బహుజనుల ధర్నా

పెనుమంట్ర : మండలంలోని నత్తా రామేశ్వరంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు పోలీస్, రెవెన్యూ అధికారులు సహకరించాలని పలువురు బహుజన సంఘాల నాయకులు, కార్యకర్తలు కోరారు. సోమవారం వారంతా తరలివచ్చి పెనుమంట్ర తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గాంధీ బాబు


పాలకొల్లు : పాలకొల్లు రైస్ మిల్లర్స్ సంఘం నూతన అధ్యక్షులుగా జడ్డు గాంధీ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పెన్మెత్స సత్యనారాయణ రాజు(సతీష్), కార్యదర్శిగా వేగేశ్న రామచంద్రరాజు(రాంబాబు), సహాయ కార్యదర్శులుగా మామిడి వెంకట శ్రీరంగ రాజేష్, దేవరపు అజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా అద్దేపల్లి రామచంద్ర రావు(చందు) ఎన్నికయ్యారు. ఈమేరకు సంఘం గౌరవాధ్యక్షులు ఆకెన బ్రహ్మయ్య సోమవారం వివరాలు వెల్లడించారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం


కేంద్రమంత్రి, ఎంఎల్‌ఎకి స్వాగతం పలుకుతున్న టిడిపి నేతలు

కాళ్ల : కోపల్లె గ్రామంలో భ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయ పునర్నిర్మాణం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం నిర్వహించారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఉండి ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు, ఎపిఐఐసి ఛైర్మన్, మాజీ ఎంఎల్‌ఎ మంతెన రామరాజు ఆలయ పునర్మాణం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. యాత్రికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అఖండ అన్న సమారాధన నిర్వహించారు.

వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



నరసాపురంలో..

ప్రజాశక్తి - గణపవరం


బడుగు బలహీనుల అభివృద్ధికి కృషిచేసిన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఉంగుటూరు మాజీ ఎంఎల్‌ఎ, వైసిపి నాయకులు పుప్పాల శ్రీనివాస్ రావు(వాసుబాబు) అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక దళిత పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మూరా అలంకారం, వైసిపి మండల అధ్యక్షులు దండు రాముశెట్టిరాజు, రొంగలశ్రీను పాల్గొన్నారు.

అంబేద్కర్ యూత్ ఆధ్వర్యాన..

కాశిపాడు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకి గ్రామ సర్పంచి తెర్లి నాగరాజు అధ్యక్షత వహించారు. సభలో పాల్గొన్న పిఎంపి అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు ఎఆర్‌కె పరమేశ్వర్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి బాలరాజు, మాజీ ఎంపిటిసి అజయ్ కుమార్ రాజు, మాజీ సర్పంచి కె.నాగేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **పెనుమంట్ర :** మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యవరం గ్రామంలోని చినపేటలో ఇంజనీర్ వీరవల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ యూత్, స్థానిక సర్పంచి, ఎంపిటిసి, పెద్దలు, విద్యార్థులు అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మార్టేరు, ఆలమూరు సెంటర్‌లలో [illegible] డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, సుంకర సీతారామ్, జక్కంశెట్టి చంటి, నేలపూడి బేబీ, గణేశుల శేషవాణి, జక్కంశెట్టి శ్రీరాములు, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, టిడిపి కూటమి నేతలు, కేతా మీరయ్య, జవ్వాది బాలాజీ, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


కాళ్లలో..

కాళ్ల : అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఉండి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు పేర్కొన్నారు. కాళ్లలో కాంగ్రెస్, టిడిపి, జనసేన ఆధ్వర్యాన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బందా విజయ ప్రసంగి, ఉండి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, బిజెపి ఇన్‌ఛార్జి కోరా రామూర్తి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి సోడదాసి గంగయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లి సత్య శ్రీనివాస్, అంబేద్కర్ యువజన నాయకులు తాళ్లూరి రాజ్ కుమార్, మరి కృపాదానం, టిడిపి నాయకులు పెంటపాటి వెంకట నాగేశ్వరరావు, కొప్పినీడి గణపతి, బండారు నాని, బిజెపి నాయకులు సుంకర కాశీ, జనసేన నాయకులు బండారు సోమేశ్వరరావు పాల్గొన్నారు.


ఉండిలో..

ఉండి: [illegible]

తణుకు : పేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్వయంకృషితో ఉన్నత చదువులు చదివి భారతదేశ ప్రజాస్వామ్యానికి దిశ, దశ నిర్దేశించే స్థాయికి ఎదిగిన మహనీయుడని తణుకు ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఆయన నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు. **పెనుగొండ :** మండలంలోని 14 గ్రామాల్లోనూ దళిత కాలనీల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుగొండ పంచాయతీలో సర్పంచి శ్యామల సోనీ, మాజీ సర్పంచి ఆశాజ్యోతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేశారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు. **తాడేపల్లిగూడెం:** సామాజిక వివక్షతకు గురైన అంబేద్కర్ నేడు దేశ ప్రజల ఆరాధ్యదైవంగా ఎదిగారని ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఒకటవ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలను అందజేశారు. డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, పరిపాలన భవనంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత విశ్వ విద్యాలయ అధికారులు, సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నిట్ ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఈ.స్వరాజ్యలక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ దొరబాబు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మొగల్తూరు : [illegible] పడవల మేరీ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు, గంట సుబ్బారావు, మెట్ల రాంబాబు, ముక్కు గోపాలకృష్ణ, మద్దూరి పెద్దిరాజు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నరసాపురం: నరసాపురం పట్టణంలో, మండలంలో జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. పట్టణంలోని మిషన్ హై స్కూల్ రోడ్, అంబేద్కర్ సెంటర్, చలవపేట అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నక్కవారి పాలెం, మల్లవరం, మల్లవరం లంక, సరిపల్లి, చిట్టవరం, వేములదీవి ఈస్ట్ గ్రామాలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని, స్థానిక ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డిఒ దాసిరాజు, అరుంధతి పేటలో డిఎస్‌పి డాక్టర్ జి.శ్రీవేద పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్‌రాజు పాల్గొన్నారు. **పెనుమంట్ర :** అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ కోరారు. మండలంలోని వెలగలవారి పాలెం గ్రామంలో విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బడేటి బ్రహ్మాజీ, నీటి సంఘం అధ్యక్షులు బులి రామిరెడ్డి, తహశీల్దార్ వై.రవికుమార్, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వీరవాసరం : బిజెపి మండల అధ్యక్షుడు వేంద్ర దివాకర్ అధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తహశీల్దార్ [illegible]

పాలకొల్లు : [illegible] కళాశాలలో డాక్టర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఛాంబర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎకెఎస్ రామభద్రం, జిల్లా కార్యదర్శి పి.క్రాంతి కుమార్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.

భరత జాతి ముద్దు బిడ్డ డాక్టర్ అంబేద్కర్

సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఘనంగా వేడుకలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

భారత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహనీయుడని సిపిఎం మండల కార్యదర్శి కోడి శ్రీనివాస ప్రసాద్ అన్నారు. సోమవారం ఉదయం బ్రాహ్మణ చెరువు వద్ద డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు బ్రాహ్మణ చెరువు సివిల్ సప్లై గోదాం మేస్త్రి గంటి ఆంజనేయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ సృష్టికర్తని, ఈనాటి యువతరానికి యుగపురుషుడు, రాజ్యాంగ నిర్మాతగా అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్మికులు బి.ఏడుకొండలు, బి.శ్రీను, బి.నాగరాజు, జె.సత్యనారాయణ, కె.హనుమంతు, బి.ప్రకాశం, జె.స్వామి, బి.వెంకన్న, జె.త్రిమూర్తులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యాన..

గణపవరం : యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యాన స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి బోడ్డు రమేష్ అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.రతన్ రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి హెూతా ఆంజనేయులు, బాలుర హైస్కూలు హెచ్ఎం శర్మ, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు పి.దుర్గాకాంబిక, మండల కార్యదర్శి డి.నరసమ్మ, నాయకులు జె.నాని, మద్దాల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు బి.రమేష్, మండల బాధ్యులు దేవదాసు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యాన..

కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సభను అర్ధవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకి గ్రామ సర్పంచి గాతల సుజాత అధ్యక్షత వహించారు. కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నం చిన నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువతకు అంబేద్కర్ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నేత అద్దేపల్లి వాసు, జనసేన నాయకులు కొత్తపల్లి చంటి, సిఐటియు నాయకులు ఎం.పెంటారావు, రైతుసంఘం నాయకులు గుత్తుల శ్రీను, పంచాయతీ కార్యదర్శి డి.రామారావు, అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు బళ్లారపు ఆశోక్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తణుకు రూరల్: గత పదేళ్లుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తుందని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు అన్నారు. భారత జాతి ముద్దుబిడ్డ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వేల్పూరు, ఇరగవరం మండలం కావలిపురం గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, అంబటి రామకృష్ణ, యండమూరి నాగేంద్ర, సోరపల్లి రామకృష్ణ పాల్గొన్నారు. **ఆచంట :** రాజ్యాంగం ఉంటేనే ప్రజలకు రక్షణగా ఉంటుందని సిపిఎం మండల కార్యదర్శి పి.మోహన్ రావు అన్నారు. మండలంలో ఆచంట పెద్ద పేట, చిన్న పేట, పెనుమంచిలి, ఆచంట వేమవరం, వల్లూరు, కొడమంచిలి టి.మేరక, అయోధ్య లంక గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తలుపూరి బుల్లబ్బాయి, సిర్రా నరసింహమూర్తి, పిల్లి చంటిబాబు, మచ్చ సుబ్బారావు, గుత్తుల రంగారావు, బొర్రా ధర్మారావు, సరేళ్ల రాధాకృష్ణ పాల్గొన్నారు. **తాడేపల్లిగూడెం :** సామాజిక అసమానతలు లేని వివక్షారహిత సమాజం నిర్మించడమే భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కి మనం అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో కరెడ్ల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధనాల వెంకటరావు, శిద్దిరెడ్డి శేషుబాబు, పోతు శ్రీను, కాయల ప్రసాద్, నర్మాల నారాయణరావు, జవ్వాది శివ, బుద్దాల తాతారావు, యడ్ల శ్రీను, పప్పల ప్రభాకరరావు, బొట్టా నారాయణరావు పాల్గొన్నారు. **యలమంచిలి :** మండలంలోని చించినాడ, ఏనుగువానిలంక, యలమంచిలి, మేడపాడు, కట్టుపాలెం, చింత దిబ్బ, ఇలపకుర్రు, దొడ్డిపట్ల తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. చించినాడ గ్రామంలో జరిగిన జయంతి కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నేత కేతా సూర్యారావు, మాజీ ఉపసర్పంచి రుద్రరాజు సత్యనారాయణ రాజు, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు పాల్గొని మాట్లాడారు. చింతదిబ్బ, దొడ్డిపట్లలో జరిగిన కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా నేత బాతిరెడ్డి జార్జి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, గుమ్మాపు ప్రభాకర్‌రావు, పంతగాని సత్యనారాయణ, వార్డు సభ్యులు మల్లుల పుల్లారావు, తెన్నేటి స్టాలిన్, మురాల ఝాన్సీ, గ్రామ పెద్దలు బుంగ సంకురుడు, తెన్నేటి సంపత్ రావు, ముమ్మిడివరపు ఆంజనేయులు, శెట్టిమి భాస్కరరావు, బూతు రత్నరాజు పాల్గొన్నారు. **పాలకోడేరు :** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శృంగవృక్షం, గొరగనమూడి, పెన్నాడ, పాలకోడేరు, మొగల్లు గ్రామాల్లో 8 ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శేషాపు ఆశ్రియ్య అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల వెంకటస్వామి, దున్న మరియమ్మ, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు. **పెంటపాడు :** పెంటపాడులోని గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిర్ల పుల్లారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కన్వీనర్ సిరపవరపు రంగారావు, బంకూరు నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరక వెంకట్రావు, నౌడు కళ్యాణ్, జి.రవిపూడి బాలాజీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.


తాడేపల్లిగూడెంలో నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు, నేతలు


గణపవరంలో నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు క్రాంతిబాబు

తణుకు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం, ఎన్‌టిఆర్ పార్కుల వద్ద ఉన్న విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి అడ్డగర్ల అజయకుమారి, గార రంగారావు, పిఎల్.నర్సింహరావు, ఎన్.రమేష్, శారద, రాము సుధాకర్, శివప్రసాద్, రాజు, నాగేశ్వరరావు, రమణ పాల్గొన్నారు. **పెనుగొండ :** సిపిఎం ఆధ్వర్యంలో షేక్ పాదుషా మారమ్మ గూడెం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎండిఒ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉండి: ప్రతి మండల కేంద్రంలోనూ అంబేద్కర్ విజ్ఞాన గ్రంథాలయాలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతి బాబు విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని పాందువ్వ, ఉండి గోరింతోట గ్రామాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి క్రాంతి బాబు, మండల కార్యదర్శి మాదాసి గోపి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డి.గోపాల్, ఎస్.రాంబాబు, ఎస్.శ్రీను, ఎం.ప్రశాంత్, చిట్టిబాబు, అర్జున్, జి.చిన్ని, యోహాను, నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, దేవదాస్, బుజ్జి, శ్రీను, చందు, రత్నకుమారి, దాస్, పాందువ గ్రామ సభ్యులు, గోరింతోట పెద్దలు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు పిలుపునిచ్చారు. సరిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు గోపి, స్థానిక నాయకులు దానియేలు, మండల నాయుకులు చిట్టిబాబు, దుర్గా ప్రసాద్, రాంబాబు, అర్జున్ మహిందర్ పాల్గొన్నారు.

ఆకివీడు : అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అంటూ సిపిఎం నాయకులు ప్రతీన బూనారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో సిపిఎం ఏరియా కార్యదర్శి కె.తవిటి నాయుడు, కళ్యాణి, మహిళా సంఘాల కార్యకర్తలు, ప్రజాసంఘాల కార్యకర్తలు, బజారు ముఠా కార్మికులు పాల్గొన్నారు.

పాలకొల్లు : రాజ్యాంగ పరిరక్షణకు దళిత జాతి ఐక్యంగా కదలాలని మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ అన్నారు. పాలకొల్లులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కన్వీనర్ జవ్వాది శ్రీనివాస్, ప్రజాసంఘాల నేతలు చల్లా సోమేశ్వరరావు, తిరుమాని శ్రీనివాస్, యాకల రాము, జి.సత్యనారాయణ, పురు షోత్తం, రమణ పాల్గొన్నారు.

అంబేద్కర్ అంటే అభిమానం

అంబేద్కర్ చిత్రాన్ని గీసిన విద్యార్థి దాని ఫిన్నాన్

ప్రజాశక్తి - పాలకోడేరు

శృంగవృక్షం పాలపర్తి పేటకు చెందిన విద్యార్థి పాలపర్తి డాని ఫిన్నాస్ అంబేద్కర్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు. తాను చదువుకునే పుస్తకంలో ఒక పేజీని తీసుకుని అంబేద్కర్ చిత్రాన్ని గీసి దానికి రంగులు అద్ది అంబేద్కర్ గొప్పదనాన్ని తెలియపరిచాడు. తన తండ్రి ప్రదీప్, జ్యోతి, తాతయ్య బాబ్జి అంబేద్కర్ గురించి తరచూ చెబుతుంటారని, ఆయన ప్రపంచానికి అందించిన సేవలకు గుర్తుగా అంబేద్కర్ చిత్రాన్ని గీయడం జరిగిందని విద్యార్థి డానీ ఫిన్నాస్ తెలిపారు. శృంగవృక్షం 12 పేటల ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో విద్యార్థి గీసిన చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

గ్రంథాలయానికి సీలింగ్ ఫ్యాన్ బహూకరణ

పెంటపాడు: శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి మత్స్యకార సొసైటీ అధ్యక్షులు తిరుమల శెట్టి రమణ, కార్యదర్శి మామిడిశెట్టి వీరబాబు పెంటపాడు శాఖా గ్రంథాలయానికి సీలింగ్ ఫ్యాన్ బహూకరించారని శాఖ గ్రంథాలయ అధికారి ఎండి జుల్ఫిఖర్ తెలిపారు.

వర్ష బీభత్సం

నేలకొరిగిన చెట్లు, రాలిన మామిడి


నేలకొరిగిన చెట్లు..

మొగల్తూరు : మండలంలోని గ్రామాలలో ఆదివారం రాత్రి భారీ ఈదురు గాలులతో వర్షం కురిసింది. గాలుల ప్రభావంతో పలుచోట్ల చెట్లు రహదారులు, విద్యుత్ తీగలపై పడ్డాయి. కేపీ పాలెం, పేరుపాలెం, మొగల్తూరు, కొత్తపాలెం తదితర గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయి. దీంతో సరఫరా నిలిచిపోయింది. రహదారులపై చెట్లు పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారులు సోమవారం సాయంత్రం వరకు విద్యుత్ లైన్‌లకు మరమ్మతులు నిర్వహిస్తూనే ఉన్నారు. సాయంత్రానికి పలుచోట్ల విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. మొగల్తూరులోని పలు ప్రాంతాల్లో, కొత్తట, కొత్తపాలెం, మోడీ తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఇంకా పునరుద్ధరించలేదు.


నేలరాలిన మామిడి

భారీగా వీచిన ఈదురు గాలులతో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రామన్నపాలెం, మొగల్తూరు, ముత్యాలపల్లి, పేరుపాలెం గ్రామాల్లో సుమారు 200 ఎకరాల్లోని తోటలలో కాయలు నేల రాలిపోయాయి. దీంతో రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోయారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చెరువుల్లోని ఏరియేటర్లు తిరగలేదు. దీంతో చెరువుల్లో పండు చేప, వనామి రొయ్యలు దెబ్బతిన్నాయి. కిలో రూ.340కు విక్రయించే పండు చేపలు దెబ్బతినడంతో కిలో రూ.80 విక్రయించవలసిన పరిస్థితులు నెలకొన్నాయని ఆక్వా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.